# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

సోమవారం | 06 ఏప్రిల్, 2026 | పేజీలు : 06


## బాబు జగ్జీవన్‌రామ్ జీవితం స్ఫూర్తి దాయకం



**ప్రజాఫక్షం/పటాన్‌చెరు:** భారత మాజీ ఉప ప్రదాని దేశంలో సామాజిక న్యాయ సాదనకు కృషి చేసిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జీవిం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకుని ఆదివారం పటాన్చెరు పట్టణంలోని ఆయన కాంస్య విగ్రహానికి స్థానిక మాజీ ప్రతినిధులు ,పార్టీనాయకులతో కలిసి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. దేశంలో సామాజిక న్యాయం, సమానత్వం కోసం జీవితాం తం పోరాడిన మహానేత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు ,ధళిత సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# జగ్జీవన్ రామ్ ప్రజలకు చేసిన సేవలు చిరస్మరణీయం

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** స్వర్గీయ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ నిరుపేద కుటుంబంలో జన్మించి కేంద్ర మంత్రిగా, ఉప ప్రధానిగా దేశ ప్రజలకు ఎనలేని సేవలు అందించారని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. ఆదివారం ఐడిఓసి కార్యాలయంలో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి కార్యక్రమంలో ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆనాటి ప్రభుత్వం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ కూతురు మీరా కుమారికి స్పీకర్ పదవి ఇచ్చి సముచితంగా గౌరవించడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. దేశానికి సేవలు అందించిన మహనీయులు విగ్రహాలు జిల్లా కేంద్రంలో ఏర్పాటుకు కృషి చేయాలని ఆయన తెలిపారు. జిల్లాలో కూడళ్ల అభివృద్ధికి 10 కోట్లు మంజూరు చేశామని, అలాగే రహదారుల అభివృద్ధి కూడా జరుగుతుంది. కాబట్టి దేశ ప్రజలకు సేవకులు అందించిన మహనీయుల విగ్రహాలు ఏర్పాటుకు కృషి చేస్తామని, విగ్రహాలు ఏర్పాటుకు ప్రతి ఒక్కరు సహకరించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ, బీహార్ లోని చిన్న కుగ్రామంలో జన్మించిన డా॥ బాబు జగ్జీవన్ రామ్ దేశానికి కేంద్ర మంత్రిగా, ఉప ప్రధానిగా తన అమూల్యమైన సేవలందించారని ఆయన సేవలను కొనియాడారు. స్వాతంత్ర్య పోరాటంలో చురుకుగా పాల్గొన్న గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడని తెలిపారు. ప్రతి ఒక్కరూ కృషి, పట్టుదలతో సాధన చేస్తే విజయం సాధ్యమవుతుందని నిరూపించిన గొప్ప వ్యక్తి డా॥ బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. సామాజిక న్యాయం కోసం డా॥ బాబు జగ్జీవన్ రామ్ విశేషమై కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, ఎస్సి అభివృద్ధి అధికారి ఇందిర, కౌన్సిలర్లు, ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కమిటి సభ్యులు రాచపల్లి భద్రయ్య, అంబాల చంద్రమౌళి, సంతోష్ నాయక్, బిసి సంగం నాయకులు, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ మహిళా వ్యాపారినిగా ప్రతిభ ప్రస్థానం



### 2027ఉమెన్ ఎంటర్ ప్రేన్యూర్ అవార్డు

**ప్రజాపక్షం/మంగపేట :** మంగపేట మండలం టీచర్స్ కాలనీ మెయిన్ రోడ్ లో సోమవారం నూతనంగా పిఎన్‌డీ ఫుడ్స్ ఒపీసీ ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీ ప్రారంభించడం జరుగుతుందని పిఎన్‌డి ఫుడ్స్ డైరెక్టర్ కాట ప్రతిభ తెలిపారు. ఆదివారం ప్రతిభ మీడియాతో మాట్లాడుతూ, ఇట్టి కంపెనీ స్థాపించుటకు ఎలీఫ్ సంస్థవారు స్టాండప్ ఇండియా సీడ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఇట్టి కంపెనీ స్థాపించుటకు గ్రామీణ పంచాయతీ రాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డా॥ ధనసరి అనసూయ సీతక్క ఆశీస్సులు సెర్ప్ సిఇఓ దివ్య దేవరాజన్ ఐఏఎస్ సహకారంతో నెలకొల్పడం జరిగింది. ఈ కంపెనీ గ్రామీణ ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహారం అందించాలనే లక్ష్యంతో శిక్షణ పొందిన నాకు డీపిఐఐ టి రిజిస్ట్రేషన్ పొందినందుకు నాకు మొట్ట మొదటి మహిళా వ్యాపారిని అంతర్జాతీయ మహిళా దినోత్సవం 2026 రోజున సెర్ప్ సిఇఓ దివ్య దేవరాజన్ ఐఏఎస్ ఎలీఫ్ సంస్థ ఫౌండర్ రమాదేవి చేతుల మీదుగా ఉమెన్ ఎంటర్ ప్రేన్యూర్ 2026 అవార్డు అందుకోవడం సంతోషంగా ఉంది అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఆరోగ్యకరమైన ఆహారం అందించుటకు నాణ్యమైన మొలకతిన విత్తనాలు పండ్లు, జ్యూస్ డ్రై ఫ్రూట్స్ వ్యాపారమును ప్రారంబిస్తున్నాము. కావున నూతన కంపెనీ ఓపెనింగ్ కార్యక్రమానికి మండలంలోని రాజకీయ ప్రముఖులు అధికారులు మహిళా సంఘాలు, ఆరోగ్య అభిలాషులు మండల ప్రజలందరూ ఇదే ఆహ్వానం గా బావించి అధిక సంఖ్యలో హాజరై మా వ్యాపారానికి ఆశీస్సులు, తోడ్పాటు అందించగలరని పిఎన్‌డి ఫుడ్స్ డైరెక్టర్ కాట ప్రతిభ కోరారు.

## చేత కార్మికులు అధైర్యపడకూడదని భరోసా

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** వరంగల్ తూర్పు నియోజకవర్గం కొత్తవాడకు చెందిన చేనేత సొసైటీ ప్రతినిధుల బృందం మాజీ మంత్రి, ఎంఎల్‌సి బస్వరాజు సారయ్య నేతృత్వంలో తెలంగాణ రాష్ట్ర జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని హైదరాబాద్‌లో కలిశారు. ఈ సందర్భంగా చేనేత పరిశ్రమకు సంబంధించిన పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకురావడం జరిగింది. చేనేత పరిశ్రమకు సంబంధించిన బెడ్ షీట్లు, కార్పెట్లు తదితర వస్తువులు టెండర్ ద్వారా కాకుండా నేరుగా సొసైటీల నుండి కొనుగోలు చేసే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ విషయంలో చేత కార్మికులు అధైర్యపడకూడదని భరోసా ఇచ్చారు. చేనేత కార్మికులను ఆదుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పలు పథకాలను ప్రవేశపెడుతున్నదని, చేనేత కార్మికులకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్, జిల్లా అధ్యక్షుడు డాక్టర్ లయన్ ఆడెపు రవీందర్, జిల్లా కోఆర్డినేటర్ వడ్నాల నరేందర్, కార్యదర్శి గోరంటల రాజు, చేనేత సొసైటీ ప్రతినిధులు, ఎలగం భద్రయ్య, మెరుగు చిన్న కొమురయ్య, మాచబత్తిని కుమారస్వామి, పంతగాని శ్రీనివాస్, కొలిపాక మధునయ్య, ఆడేపు రవి, దువ్వెల రాజేందర్, ఎలగం సాంబయ్య, ఎలగం వెంకటమల్లు, ఆకునూరి జయరాజ్, పరికిపండ్ల కుమారస్వామి, బూర వేణుమాధవ్, కోడూరు రమేష్, అరిగొప్పుల సంపత్, పరికిపండ్ల రమేష్, పిట్ట రాములు, బేతి రమేష్, ఎలగం శ్రీనివాస్, ఎలగం కరుణాకర్, వలుస కిరణ్, ఎలుగం చిన్న వెంకటమల్లు, కోట మల్లయ్య, శామంతుల శంకర్‌లింగం, తదితరులు పాల్గొన్నారు.



## కాకులమర్రి ని విమర్శించే అర్హత ఈర్సవడ్లకు లేదు

**ప్రజాపక్షం/మంగపేట:** తాడ్వాయి మండలం సమ్మక్క సారక్క మేడారం ఆదివాసి బిడ్డ పూజారి రానా రమేష్ కుమారుడు యావన్ కాలు తీసివేయగా ఆ బాలుడిని పరామర్శించిన ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు బిఆర్ఎస్ నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించడం తప్పు అని చిల్లర రాజకీయాలు చేస్తున్నారు అని ఏటూరునాగారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈర్సవడ్ల వెంకన్న మాట్లాడడం విడ్డూరం అని ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తాటి కృష్ణ ఏద్దేవా చేశారు. బాలుడు విషయంలో బిఆర్ఎస్ పార్టీ రాజకీయం చేస్తుంది అని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపించడం ఎంతవరకు సమంజసం సంఘటన జరిగి ఎన్ని రోజులైనా కూడా ఎందుకు ఆ బాలుడిని మంత్రి సీతక్క పరామర్శించలేదు. కాంగ్రెస్ పార్టీ ఆ కుటుంబానికి న్యాయం చేస్తామని ఎందుకు చెప్పు కోలేదు మా జిల్లా పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ బాబు, బాలుడు విషయంలో రాజకీయం చేయాల్సిన అవసరం లేదు రానా రమేష్, కాంగ్రెస్ పార్టీ కి చెందిన వ్యక్తి అని తెలిసినా కూడా బాలుడు యొక్క పరిస్థితిని తెలుసుకొని చలించిపోయి పరామర్శించడానికి వెళ్ళాడు. తప్పు రాజకీయం చేయడానికి కాదన్న సంగతి కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్తుంచుకోవాలి రానా రమేష్ కుటుంబానికి ఉద్యోగం ఇస్తామని, చెప్తున్నా కాంగ్రెస్ నాయకుల్లారా జీవో కాపీ చూయించగలుగుతారా మీరు ఆ కుటుంబానికి న్యాయం జరగాలన్నదే మా బిఆర్ఎస్ పార్టీ లక్ష్యం తప్ప రాజకీయం చేయాల్సిన అవసరం మాకు లేదు. అసత్యపు ఆరోపణలను చేస్తున్న ఈర్సవడ్ల వెంకన్న దాన్ని నువ్వు నిరూపించగలుగుతావా లేకుంటే ప్రజలు నిన్ను తరిమి కొట్టే రోజులు వస్తాయని గుర్తుంచుకో తస్మాత్ జాగ్రత్త అని తాటి కృష్ణ హెచ్చరించారు. ఈ నియోజకవర్గంలో పేద బడుగు బలహీన వర్గాలతో ఆదివాసి ప్రజలతో కలగలసి ఉంటూ అనేక సత్సంబంధాలు ఉన్నాయి. అదే లక్ష్మణ్ బాబు దగ్గర ఎన్నో సందర్భాల్లో ఆర్థిక సాయం పొందినది నిజం కాదా ఏటూరునాగారం ప్రజలందరికీ అది తెలిసిన విషయమే గుర్తుంచుకో ఈర్సవడ్ల వెంకన్న తస్మాత్ జాగ్రత్త నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడు లేకుంటే ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదు అని తాటి కృష్ణ హెచ్చరించారు.

## తుమ్మల హరిబాబును పరామర్శించిన బిఆర్ఎస్



**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు గోవిందరావుపేటమండల మాజీ జెడ్పిటిసి జెడ్పీ ఫ్లోర్ లీడర్ తుమ్మల హరి బాబు అనారోగ్యంతో ఆసుపత్రి లో చికిత్స పొందు తున్న నేపథ్యంలో ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఆయనను పరామర్శించారు హార్ట్ ఎటాక్ కారణంగా హైదరాబాద్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న హరి బాబు కలిసిన లక్ష్మణ్ బాబు ఆయన ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు ఈ సందర్భంగా హరిబాబు త్వరగా కోలుకోని మళ్లీ ప్రజా సేవలో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు తుమ్మల హరిబాబు గోవిందరావుపేట మండలంలో ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేసిన నాయకుడిగా పేరు తెచ్చుకున్నారు ప్రజలతో మమేకమై వారి అభ్యున్నతికి సేవలందించిన ఆయన త్వరగా కోలుకోవాలని పలువురు ఆకాంక్షిస్తున్నారు.

## పెంచిన మీసేవ చార్జీలను వెంటనే తగ్గించాలి

**ప్రజాపక్షం/వరంగల్:** రాష్ట్ర ప్రభుత్వం మీ సేవ సర్వీస్ చార్జీలను భారీగా పెంచి ప్రజలపై పెను భారాన్ని మోపడాన్ని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు తీవ్రంగా ఖండించారు. కనిష్టంగా ఉన్న 35 రూపాయల సర్వీస్ చార్జీలను ఒకేసారి 80 రూపాయలకు పెంచడం దారుణంగా ఉందన్నారు. ప్రజలకు కావలసిన అన్ని రకాల సర్టిఫికెట్లకు 50 శాతం కు పైగా సర్వీస్ చార్జి పెంచడమంటే ప్రజల నడ్డి విరవడమేనన్నారు. ప్రభుత్వ పథకాలకు అప్లై చేయడానికి బిసి, ఎస్సి, ఎస్టి బడుగు బలహీన వర్గాల వారందరికి ఇందిరమ్మ ఇండ్లు, ఆసరా పింఛన్లు , మొదలైన సంక్షేమ పథకాల మంజూరి కోసం దరఖాస్తులు చేసేటప్పుడు నివాసము, కులము, ఆదాయము వివిధ రకాల సర్టిఫికెట్లు అవసరమున్నాయన్నారు. ప్రత్యేకంగా విద్యార్థులు, నిరుద్యోగ యువకులు మీసేవ సర్వీస్ చార్జీలు అడ్డగోలుగా పెరగడంతో అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించి తమ ఆదాయాన్ని పెంచుకోవడానికి బొక్కసాన్ని నింపుకోవడానికి మీ సేవ సర్వీస్ ఛార్జీలు పెంచడం ఎంత మాత్రం సమర్థనీయం కాదన్నారు. ఇప్పటికే సామాన్య, మధ్య తరగతి ప్రజలు వంట గ్యాస్ ధరలతో సహ అన్ని నిత్యావసర వస్తువుల ధరలు అంతులేకుండా పెరిగి ఇబ్బందుల పాలౌతుంటే మీ సేవ చార్జీలు కూడా పెంచిన ప్రభుత్వ విధానంతో మూలిగే నక్కపై తాటి పండు పడిన చందంగా తయారైందన్నారు. ప్రజలపై పెను భారాలను మోపడమే ఇందిరమ్మ రాజ్యమా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రజలపై భారాలను మోపే విధానాలను ప్రభుత్వం విడనాడకుంటే ప్రజలు తగిన సమయంలో తగిన గుణపాఠం చెప్తారని వెంకట్రాములు హెచ్చరించారు.

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వినాశనకర విధానాలను నిరసిస్తూ ఉద్యమాలు




**ప్రజాపక్షం/వరంగల్:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న వినాశనకర విధానాలతో నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని ఉపాధి నిర్వీర్యం అవుతున్నదని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు. అలాంటి పాలకుల విధానాలకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలను నిర్మించాలని పిలుపునిచ్చారు. అలాగే మే 12, 13, 14 తేదీల్లో వరంగల్ నగరంలో జరిగే రైతు జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. అఖిలభారత రైతు సమాఖ్య(ఏఐకేఎఫ్), జమ్మూరి కిసాన్ సభ(జే కే ఎస్)ల విలీన ఐక్యత రైతు జాతీయ మహాసభ జయప్రదానికై ఏర్పాటుచేసిన సన్నాక సమావేశం ఆహ్వాన సంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శి మాలోతు సాగర్ అధ్యక్షతన రంగసాయిపేటలోని వందన కన్వెన్షన్ హాల్లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం యుద్ధం పేరుతో మారణ హోమానికి ప్రయత్నిస్తున్న అమెరికా ట్రంప్ విధానాలకు వత్తాసు పలుకుతూ ప్రపంచ అశాంతికి పరోక్షంగా కారణం అవుతున్నాడని, ఈక్రమంలో ప్రజలు నిత్యావసర ధరలు పెరిగి అనేక అవస్థలు పడుతున్నారని కనీస అవసరాలు తీర్చుకోవడం కష్టంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఆహ్వాన సంఘం కార్యదర్శి కుసుంబా బాబురావు, సహాయ కార్యదర్శి గోనె కుమారస్వామి, ముక్కెర రామస్వామి, ఉపాధ్యక్షులు మంద రవి, నర్ర ప్రతాప్, సుంచు జగదీశ్వర్, కనకం సంధ్య, మహమ్మద్ రాజా సాహెబ్,కొత్తకొండ రాజమౌళి, ఆర్గనైజింగ్ సభ్యులు సింగతి మల్లికార్జున్, సింగారపు దాసు, బుడిమ సురేందర్, రాయినేని ఐలయ్య, సోమిడి రవి, సిరి, బొమ్మల భాస్కర్, తదితరులతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మిత్రత్వానికి నిలువెత్తు నిదర్శనం క్లాస్‌మేట్స్..



**ప్రజాపక్షం/నెక్కొండ:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం దీక్షకుంట గ్రామంలో మానవత్వం పరిమళించిన హృద్యమైన ఘటన చోటు చేసుకుంది. 1986...87 సంవత్సరాల క్లాస్‌మేట్స్ మిత్రబృందానికి చెందిన ఒక స్నేహితుడు మృతి చెందడంతో దశదిన కర్మ కార్యక్రమం మిత్రబృందం మొత్తం కలిసి కుటుంబాన్ని పరామర్శించింది. ఈ సందర్భంగా మిత్రులు కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, తమ వంతు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. స్నేహం కేవలం చదువుకునే రోజులకే పరిమితం కాదు..జీవితాంతం నిలిచే బంధం అని వారు చాటి చెప్పారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మాజీ ఎంపిపి ఘటిక అజయ్‌కుమార్, సహజ కవి రాపాక శ్రీనివాస్, న్యాయవాది కేదార్, మెకానిక్ ఐలేష్, ప్రముఖ వ్యాపారవేత్త మహేశ్వరి, ఫంక్షన్ హాల్ అధినేత కొమురవెల్లి సతీష్, తదితర మిత్రులు పాల్గొని తమ మానవత్వాన్ని చాటుకున్నారు. స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచిన ఈ చర్య సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని గ్రామస్థులు అభినందించారు.

## పేదవారికి ఆసరాగా నిలుస్తున్న డొక్కా సీతమ్మ




**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** పురాతన కాలంలో డొక్కా సీతమ్మ ఆకలితో ఉన్న వారికి అన్నం పెట్టి పేరు గడించినట్లే, నేటి సమాజంలో బైరబోయిన సరోజన అదే స్ఫూర్తితో ముందుకు సాగుతున్నారు. ఖిలా వరంగల్ ప్రాంతంలో నివసిస్తున్న ఆమె, పేదవారికి, అనాధలకు, దారిలో వెళ్లే అవసరమైన వారికి ఎలాంటి బేధాభిప్రాయం లేకుండా సహాయం చేస్తూ అందరి మనసులను గెలుచుకున్నారు. ఆదివారం మధ్యాహ్నం వరంగల్ రైల్వే స్టేషన్ పరిధిలో అనాథలకు, డైలీ కూలీలకు భిక్షాటన చేసే వారికి భోజనం ప్యాకెట్లను పంపిణీ చేశారు. సరోజన హృదయం దయతో నిండి ఉంటుంది. ఎవరు ఆకలితో ఉన్నారని తెలిసినా వారు ఆమె ఇంటి వద్దకు వచ్చినా, ఆమె ఎప్పుడూ ఖాళీ చేతులతో పంపించదు. తన సామర్థ్యానికి తగ్గట్టుగా అన్నదానం చేస్తూ, అవసరమైన వారికి ఆహారం అందించడం ఆమె నిత్య కర్తవ్యంగా మార్చుకున్నారు. సమాజంలో స్వార్థం పెరుగుతున్న ఈ రోజుల్లో సరోజన సేవలు ఒక వెలుగు దీపంలా నిలుస్తున్నాయి. ఆమె చూపుతున్న మానవత్వం, సేవాభావం యువతకు ప్రేరణగా మారుతోంది. డొక్క సీతమ్మ అడుగుజాడల్లో నడుస్తూ బైరబోయిన సరోజన ఖిలా వరంగల్ ప్రజల గుండెల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. మొత్తంగా చెప్పాలంటే బైరబోయిని సరోజన నేటి కాలంలోని మరో డొక్క సీతక్క గా ప్రశంసలు అందుకున్నారు.

## క్షతగాత్రునికి ఎర్రబెల్లి పరామర్శ



**ప్రజాపక్షం/రాయపర్తి:** మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు నాల్లం సంపత్ కుమార్ అనారోగ్యంతో చికిత్స తీసుకొని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటుండగా ఆయనను ఆదివారం రాష్ట్ర మాజీ మంత్రి, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎర్రబెల్లి దయాకర్‌రావు పరామర్శించారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు సుభాష్, తదితరులు ఉన్నారు.

## బాధితుడికి ఆర్థికసాయం

**ప్రజాపక్షం/రాయపర్తి:** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం పెరికేడు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు భాషబోయిన సుధాకర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్ యశోద హాస్పటల్‌లో చికిత్స పొందుతుండగా ఆదివారం ఆయనను ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.

## కన్నుల పండుగలా పెద్ద రథోత్సవం

**ప్రజాపక్షం/ కమలాపూర్:** శ్రీసీతారామచంద్ర స్వాముల కళ్యాణం ఉత్సవాలలో భాగంగా కమలాపూర్ పెద్ద రథోత్సవం కన్నుల పండుగల సాగింది. కమలాపూర్ మండలంలోని పలు గ్రామాలకు చెందిన ప్రజలు సీతారామచంద్రస్వామిని దర్శించుకునేందుకు వేల సంఖ్యలో తరలివచ్చారు. భక్తులు రథం పైకి ఎక్కి సీతారామచంద్రస్వామి దర్శించుకోని కొబ్బరికాయలు కొట్టి వేడుకున్నారు. ఈ ఉత్సవాలలో హనుమాన్ భక్తులు, గ్రామ ప్రజలు కీలకపాత్ర పోషించి రథాన్ని తరలించేందుకు సహాయం చేస్తూ భక్తిని చాటుకున్నారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ స్థానిక పనగట్ల నుంచి సీతారామచంద్రస్వామి దేవాలయం వరకు ప్రధాన కూడళ్ళ గుండా రాత్రి పది గంటల వరకు తరలించారు.

## వైద్య ఆరోగ్యశాఖ అధికారుల నిర్లక్ష్యవైఖరికి నిదర్శనం లింగనిర్ధారణ పరీక్షలు

**ప్రజాపక్షం/వేలేరు:** ఆడపిల్లల భ్రూణహత్యలు,లింగనిర్ధారణ పరీక్షల నేపథ్యంలో తీవ్రమైన సామాజిక సమస్య మారింది.నిబంధనలు కఠినంగా ఉన్నప్పటికీ కొంతమంది ప్రైవేట్ ఆసుపత్రులు,ఆర్ఎంపిలు నకిలీ వైద్యులు డబ్బు ఆశతో చట్టవిరుద్ధంగా పరీక్షలు చేసి ఆడపిల్ల అని తెలియగానే కడుపులోనే చిదిమేస్తున్నారు.హనుమకొండ జిల్లా వేలేరు మండలంలో 1000 పురుషులకు దాదాపుగా 800 మంది మహిళలే ఉన్నారని గతంలో స్వయంగా హనుమకొండ జిల్లా కలెక్టర్‌తో పాటు హనుమకొండ జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి కూడా వేలేరు మండలంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో 14,15 సంవత్సరాల బాలికలకు హెచ్‌పివి టీకాలు వేయుసందర్భంగా తెలిపారు.పిఎన్‌డిటి ఆక్ట్ ప్రకారం లింగ నిర్ధారణ నేరం కానీ నిబంధనలను భేఖాతరు చేస్తూ ఈతరహా ఘటనలు జరుగుతున్నాయి.(అబార్షన్లు) మగ బిడ్డ కోసం తాపత్రయంతో లింగ వివక్షకు కారణంగా ఈదుశ్చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవడంలో వైద్య ఆరోగ్యశాఖఅధికారుల అలసత్వమేమిటోననే పలుఅనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ప్రజలతో అనునిత్యం సత్సంబంధాలు కలిగిన వైద్య సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వారిసేవలు వివిధంగా ఉన్నాయో మండలంలో ప్రజలు బాహటంగానే చర్చించుకుంటున్నారు.ఇకనైనా ఉన్నత అధికారులు వేలేరు మండలంపై దృష్టి సారించి లింగ నిర్ధారణ పరీక్షలు చేసిభ్రూణహత్యలకు కారణమైన వారిపై కఠిన చర్య లు తీసుకుంటారా అనేఅనుమానాలు మండలప్రజలలో వ్యక్తమవుతున్నాయి.

## ఘనంగా యేసు క్రీస్తు పునరుత్థాన వేడుకలు

**ప్రజాపక్షం/వేలేరు :** వేలేరు మండలంలోని వివిధ గ్రామాలలో ఆదివారం యేసుక్రీస్తు పునరుత్థాన పర్వదినాన్ని (ఈస్టర్)వేడుకలను క్రైస్తవులు ఘనంగా నిర్వహించారు చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలతో సంబరాలు జరుపుకున్నారు,ప్రభువైన యేసుక్రీస్తు సిలువ వేయబడిన మూడవ రోజున యేసు సజీవుడుగా లేచాడనే విశ్వాసంతో ప్రపంచ వ్యాప్తంగా తెల్ల వారుజామునే ఈస్టర్ ఆరాధనలు ర్యాలీలు భక్తి గీతాలతో పండుగను భక్తి శ్రద్ధలతో నిర్వహించగా వేలేరు మండలంలోని వివిధ గ్రామాలలో ఈస్టర్ వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో ఫాదర్ ఎర్ర కిరణ్, సిస్టర్‌లు అలీస, రజిత, పాల్గొన్నారు

## తాడిచెర్ల పిహెచ్‌సిని సిహెచ్‌సి గా అప్‌గ్రేడ్ చేయాలి

ప్రజాపక్షం/మల్హర్ : మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సామూహిక ఆరోగ్య కేంద్రంగా మార్చాలని గ్రామస్తులు కోరుతున్నారు. సిహెచ్ గా మార్చితే 24 గంటల వైద్యం అందుబాటులో ఉండే అవకాశం ఉంది. ఈ ప్రాంత ప్రజలు ఎక్కువగా వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్న క్రమంలో చేను, చెలక వద్ద పాము కాటుకు గురైతే వైద్యం అందని పరిస్థితి నెలకొంది. అలాగే ఎవరైనా పురుగుల మందు తాగిన ప్రాథమిక వైద్యం అందని పరిస్థితి, పీహెచ్సీగా అప్గ్రేడ్ చేస్తే తాడిచెర్ల, మల్లారం, పెద్దతుండ్ల, చిన్నతుండ్ల, దబ్బగట్టు, దుబ్బపేట, తో పాటు పలు గ్రామాల ప్రజలకు 24 గంటల వైద్యం అందుతుంది. మానేరు పై బ్రిడ్జి నిర్మాణం కావడంతో ఖమ్మంపల్లి, సందరెల్లి గ్రామాల ప్రజలు నిత్యం రాకపోకలు సాగిస్తున్నారు. వారు కూడా ప్రస్తుతం ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సేవలు పొందుతున్నారు. తాడిచెర్ల గ్రామంలో జనాభా పెరుగుతున్న దృష్ట్య, మైన్ కూడా సాగుతుండడంతో 24 గంటల వైద్యం అందుబాటులోకి తెస్తే ప్రజలకు మరింత మేలు కలగనుంది. తాడిచర్ల భూపాలపల్లి రోడ్డు పనులు పూర్తయితే రవాణా మరింత పెరిగి ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఎక్కువగా ఉంది. ప్రస్తుతం 24 గంటల వైద్యం కోసం ఈ ప్రాంత ప్రజలు మహాదేవపూర్, భూపాలపల్లి లోని 100 పడకల ఆసుపత్రికి తరలి వెళ్తున్నారు. ఇక్కడ పీహెచ్సీని సిహెచ్సి గా అప్గ్రేడ్ చేస్తే నాణ్యమైన వైద్యం అందుతుందని గ్రామస్తులు కోరుతున్నారు.

## మైత్రి వెంకటరెడ్డి సేవలు మరువలేనివి

ప్రజాపక్షం/మంగపేట : మైత్రి వెంకటరెడ్డి సేవలు మరువలేనివని జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా ఇటీవల ఎన్నికైన సానికొమ్ము వెంకటరెడ్డి (మైత్రి వెంకటరెడ్డి) ని ఆదివారం జిల్లా సరిహద్దు గ్రామమైన మండలంలోని అకినేపల్లి మల్లారం గ్రామంలో వికాస్ అగ్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సాంబశివరెడ్డి మాట్లాడుతూ, మైత్రి వెంకటరెడ్డి ఎన్నో సంస్థలు నెలకొల్పి ఎంతో మందికి జీవనోపాధి కల్పించడమే కాకుండా పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వెంకట్ రెడ్డి సేవలను కొనియాడారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ ప్రాంతానికి రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్ష పదవి రావడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఫర్టిలైజర్ డీలర్లు కన్నెగంటి దుర్గాప్రసాద్, గాదంశెట్టి సుబ్రహ్మణ్యం, దాట్ల శ్రీనివాసరాజు, గోపి, పచ్చిపులుసు నరేష్, బండారి రాంబాబు, గంటా రవీందర్ రెడ్డి, స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తీగలదయాకర్‌గౌడ్ పరామర్శ

ప్రజాపక్షం/దేవరుప్పుల: మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకుడు ఆకుల మల్లయ్య తండ్రి రామయ్య కొద్ది రోజుల క్రితం మృతి చెందగా మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు తీగల దయాకర్‌గౌడ్ వారి ఇంటికి వెళ్లి ఆయన భౌతిక కాయానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

వారి వెంట బిఆర్ఎస్ బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు లోడంగి వెంకటేశ్వర్లు, కార్యదర్శి ఐలమల్లు, వార్డు సభ్యులు రమేష్, సందీప్ గౌడ్, నాయకులు నరసింహరెడ్డి, బిక్షపతి, యాదగిరి, దశరథ, తదితరులున్నారు.

## ముగిసిన హనుమకొండ టెన్నిస్ ఇంటర్ క్లబ్ పోటీలు



ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : హనుమకొండ జిల్లా టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జెఎన్ఎస్ స్టేడియంలో మూడు రోజులపాటు నిర్వహించిన ఇంటర్ క్లబ్ టెన్నిస్ పోటీలు క్రీడాభిమానులను ఆకట్టుకున్నాయి. ఉత్సాహభరితంగా సాగిన ఈ పోటీల్లో టి.సాత్విక్ – రడం శ్రీనివాస్ జోడి అద్భుత ప్రదర్శనతో ప్రథమ స్థానం కైవసం చేసుకుంది. ఎర్రగట్టు స్వామి – ఎం.శివ రాజ్ జోడి మంచి పోరాటంతో ద్వితీయ స్థానాన్ని దక్కించుకుంది. పోటీల ముగింపు సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో హనుమకొండ ఏసీపీ నరసింహారావు, హనుమకొండ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షుడు నల్ల సురేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు ట్రోఫీలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత క్రీడల్లో చురుకుగా పాల్గొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, టెన్నిస్ వంటి క్రీడలు శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. పోటీలు నిర్వహించడానికి సహకరించిన హనుమకొండ డివైఎస్ఓ గుగులోతు అశోక్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ టెన్నిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎర్రగట్టు స్వామి, తెలంగాణ టెన్నిస్ అసోసియేషన్ సభ్యుడు బాబురెడ్డి, ప్రతినిధులు రవిచంద్ర, సిరికొండ సుదర్శన్, వెంకట్ నారాయణ డాక్టర్ ప్రేమ్ రాజ్, డాక్టర్ బిల్లా మహేందర్ రెడ్డి, డాక్టర్ పురుషోత్తం రావు, డాక్టర్ సంపత్ రెడ్డి, కంది మనోహర్ రెడ్డి, పెరుమాండ్ల వెంకట్, క్రీడాకారులు, ప్రేక్షకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పోటీలు విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు.

## మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో హ్యాపీ సండే

ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : ప్రజా పాలన పట్టణ ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఆదివారం హనుమకొండలోని పబ్లిక్ గార్డెన్స్‌లోని నెరెళ్ల వేణుమాధవ ఆడిటోరియంలో హ్యాపీ సండే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ముఖ్య అతిథిగా హాజరై యోగా కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రోజువారీ జీవితంలో యోగా సాధన ఎంతో ముఖ్యమని, ఇది శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని తెలిపారు. ప్రజలు ఆరోగ్యంపై మరింత శ్రద్ధ పెట్టి యోగా వంటి మంచి అలవాట్లను అలవరచుకోవాలని సూచించారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రజల్లో ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జీడబ్ల్యూఎంసీ సిహెచ్ఓ రాజిరెడ్డి, ఉప కమిషనర్ సమ్మయ్య, హార్టికల్చర్ అధికారి లక్ష్మి రెడ్డి, వాకర్స్ అసోసియేషన్ గోపాల్ రెడ్డి, కంది శ్రీనివాస రెడ్డి, యోగా గురూ హనుమంతు, వాకర్ల, సైకిల్ అసోసియేషన్ సభ్యులు, పాల్గొన్నారు.

## డిసిసి కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి



ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతిని పురస్కరించుకుని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు. డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ.. దేశానికి జగ్జీవన్ రామ్ అందించిన సేవలు చిరస్మరణీయమని, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, టిపిసిసి రాష్ట్ర ఎస్సీ విభాగం వైస్ చైర్మన్ పెరుమాండ్ల రామకృష్ణ, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, బ్లాక్ అధ్యక్షులు బంక సంపత్ యాదవ్, పీసీసీ అబ్జర్వర్ పులి అనిల్ పులి ప్రియాంక,పలువురు సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులతో పాటు మాజీ కార్పొరేటర్ నాగరాజు, డివిజన్ నాయకులు జాఫర్, సురేందర్ రెడ్డి, మహిళా నాయకురాళ్ళు, పరకాల నియోజకవర్గం నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## భవిష్యత్ తరాలకు బాబు జగ్జీవన్ రామ్ వారసత్వం స్ఫూర్తి



ప్రజాపక్షం/కెయు క్యాంపస్ : భారత రత్న బాబూ జగ్జీవన్ రామ్ ఆలోచనలు, వారసత్వం భవిష్యత్ తరాలకు స్ఫూర్తినిస్తాయని కాకతీయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ కె. ప్రతాప్ రెడ్డి తెలిపారు. కాకతీయ విశ్వవిద్యాలయం ఎస్సీ/ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో శనివారం సెనేట్ హాల్‌లో నిర్వహించిన బాబూ జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ బాబూ జగ్జీవన్ రామ్ సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం, అణగారిన వర్గాల అభివృద్ధి కోసం చేసిన సేవలు అమూల్యమని పేర్కొన్నారు. ఆయన జీవితం, సిద్ధాంతాలు యువతకు ఆదర్శమని, విద్యార్థులు వాటిని ఆచరణలో పెట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తగా పాల్గొన్న ఎన్ఐటీ వరంగల్ రసాయన శాస్త్ర విభాగానికి చెందిన ప్రొఫెసర్ డి. కాశీనాథ్ మాట్లాడుతూ, బాబూ జగ్జీవన్ రామ్ ఆశయాలను భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. విద్యార్థులు ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని సమాజానికి సేవ చేసే దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు, వివిధ విభాగాల విద్యార్థులు పాల్గొన్నారు. ముందుగా బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాన్ని డా. ఎ. రాజు, డైరెక్టర్, ఎస్సీ/ఎస్టీ సెల్, కాకతీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించారు.

## ఇనగాల వెంకట్రాంరెడ్డి పరామర్శ



ప్రజాపక్షం/నడికూడ : హనుమకొండ జిల్లా నడికూడ మండల పరిధిలోని కంఠాత్మకూర్ గ్రామ యూత్ కాంగ్రెస్ కోశాధికారి కుమ్మరి అన్వేష్ భార్య కుమ్మరి నీతూ అకాల మరణం చెందిందని తెలుసుకున్న హన్మకొండ జిల్లా అధ్యక్షులు కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి వారి స్వగృహానికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి ఇనగల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొంగంటి తిరుపతి, బైరపాక భద్రయ్య, కంఠాత్మకూర్ కుమారస్వామి, కంఠాత్మకూర్ రాజు, బొమ్మకంటి విజేందర్, బాసిక మధుకర్, నాగుల వినేయ్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరి లక్ష్మీనరసింహస్వామిని దర్శించిన ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

ప్రజాపక్షం/పాలకుర్తి: పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి ఆదివారం ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్టలోని యాదగిరి లక్ష్మీ నరసింహస్వామి స్వామివారిని ప్రత్యేకంగా దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ప్రత్యేక నైవేద్యాలు సమర్పించి, రాష్ట్ర ప్రజలు సుఖశాంతులు, శ్రేయస్సు, ప్రాంత అభివృద్ధి కోసం ప్రార్థనలు చేశారు. ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యేని అర్చకులు సంప్రదాయబద్ధంగా స్వాగతించి, వేదమంత్రాల నాదాల మధ్య పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించడం జరిగింది.

## మాదారం గ్రామాభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

ప్రజాపక్షం/రఘునాథపల్లి: మాదారం గ్రామ వివిధ అభివృద్ధి పనుల నిమిత్తం గ్రామ సర్పంచ్ ఆరూరి సరిత మల్లేష్ ఆధ్వర్యంలో ఆదివారం గ్రామ పంచాయితీ పాలకవర్గం అంతా కలిసి స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి కడియం శ్రీహరిని హన్మకొండలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి గ్రామాభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరారు. అందుకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి వారితో మాట్లాడుతూ మాదారం గ్రామ అభివృద్ధికి తప్పకుండా తనవంతు సహకారం ఉంటుందని వారికి హామీ ఇచ్చారు. కడియంను కలిసిన వారిలో గ్రామ ఉప సర్పంచ్ బాల్నె శ్రీనివాస్ గౌడ్, వార్డు సభ్యులు స్వామి, శ్రీనివాస్, నిరంజన, మహేందర్ రెడ్డి, ఐలమ్మ, లావణ్య, మాజీ రైతు కో ఆర్డినేటర్ రేసు కుమార్, తదితరులున్నారు.

## శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ నూతన కమిటీకి ఘన సన్మానం

ప్రజాపక్షం/మల్హర్ : మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో నూతనంగా ఎన్నికైన ఆలయ కమిటీ సభ్యుల సన్మాన కార్యక్రమం ఆదివారం అత్యంత వైభవంగా జరిగింది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నూతన కమిటీ చైర్మన్ దన్నపునేని అశోక్ రావు, వైస్ చైర్మన్ కామ బాపు, బొబ్బిలి నరేష్, ప్రధాన కార్యదర్శి రావుల ఆంజనేయులు, కోశాధికారి రేపాల హరీష్, ప్రచార కార్యదర్శులు బూడిద రాజసమ్మయ్య, చొప్పరి రాజు, తో పాటు కార్యవర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు. ముందుగా చైర్మన్ కు శాలువాతో సత్కరించారు. అనంతరం నూతనంగా బాధ్యతలు చేపట్టిన కార్యవర్గ సభ్యులను కమిటీ సభ్యులు సాదరంగా ఆహ్వానిస్తూ శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా నూతన సభ్యులు మాట్లాడుతూ వేంకటేశ్వర స్వామి కృపతో తమకు దక్కిన ఈ బాధ్యతను చిత్తశుద్ధితో నిర్వహిస్తామని, ఆలయ అభివృద్ధికి, భక్తుల సౌకర్యార్థం ప్రతి ఒక్కరం సమిష్టిగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు దేవర్నేని రాజేశ్వరరావు, కేసారపు చంద్రయ్య, రావుల మొగిలి, ముడితనపల్లి ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక విప్లవ యోధుడు బాబూజగ్జీవన్ రామ్

**ప్రజాపక్షం/కాటారం:** సామాజిక విప్లవ యోధుడు బాబూ జగ్జీవన్ రామ్ అని మహానీయుల ఉత్సవ కమిటీ కన్వీనర్ కరుణాకర్ రావు అన్నారు.ఆదివారం మండలకేంద్రంలో మహానీయుల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బాబూజగ్జీవన్ రామ్ జయంతి వేడకులను ఘనంగా నిర్వహిచారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం కరుణాకర్‌రావు మాట్లాడుతూ సమాజంలో అనగారిన వర్గాల సంక్షేమం కోసం జీవితాంతం పోరాడిన మహానీయుడు బాబూ జగ్జీవన్ రామ్ అన్నారు.మహానీయుడు సంఘసంస్కర్త సామాజిక చైతన్యానికి ప్రతీక భారత మాజీ ఉప ప్రధాని అన్నారు.అతను చేసిన పోరాటం దేశానిక శాశ్వత ప్రేరణగా నిలుస్తుందని వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి చరిత్రలో నిలిచిపోతుందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మహానీయుల ఉత్సవ కమిటీ సభ్యులు,వివిధ రాజకీయ పార్టీల నాయకులుకుల సంఘాల నాయకులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## గోవిందరావుపేటలో

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** పసర గ్రామ పంచాయతీ కార్యాలయంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూక్య సుమలత ఉప సర్పంచ్ సప్పిడి సంజన పాల్గొని ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి గౌరవప్రదంగా స్మరించుకున్నారు ఈ సందర్భంగా సుమలత సంజన మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలు సామాజిక సమానత్వం కోసం చేసిన పోరాటం చిరస్మరణీయమని పేర్కొన్నారు సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధికి ఆయన చేసిన కృషి ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు గ్రామ ప్రజలు స్థానిక నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని మహానేతకు ఘన నివాళులు అర్పించారు. కడుపులోనే చిదిమేస్తున్నారు.

## మహాదేవపూర్‌లో

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** సమాజ నిర్మాణం కోసం జీవితాంతం పోరాడిన చైతన్యమూర్తి బాబూ జగ్జీవన్‌రామ్ అని జిల్లా గ్రందాలయ చైర్మెన్ కోట రాజబాబు అన్నారు.ఆదివారం మండలకేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ వద్ద ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు మెరుగు లక్ష్మ ణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ హసీనా బానో,దళిత నాయకులతో కలిసి జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకమని,అంకురిత దీక్షతో అత్యున్నత స్థానానికి ఉదిగారని అన్నారు.దేశ రక్షణ,వ్యవసాయ రంగాల్లో ఆయన చేసిన సేవలు అజరామరమని అన్నారు.1971 యుద్ధంలో దేశం సాధించినవిజయానికి ఆయన నాయకత్వం ఎంతో స్ఫూర్తినిచ్చిందని ఆకలి తీర్చిన హరిత విప్లవానికి మూలకారణము బాబూ జగ్జీవన్ రామ్ అన్నారు.అంటరానితనం ,కుల వివక్ష నిర్మూలనకు దళితుల అభ్యున్నతికి ఎంతగానో పాటుపడ్డారని ఆయన ఆశయాలను కొనసాగించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తుంగల శ్రీజ,వార్డు సభ్యులు నల్ల బూగ సమ్మయ్య,కొండపల్లి రాములు,గడ్డం స్వామి,చంద్రశేఖర్,అస్రార్
ఖురేషి,నయ్యూం,ఆలిండియా అంబేద్కర్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి లింగాల రామయ్య,కాళేశ్వరం దేవస్థాన డైరెక్టర్ కుంభం పద్మ,బీసీ సంఘం నాయకుడు సముద్రాల తిరుపతి,జిల్లా గ్రందాలయ మాజీ డైరెక్టర్ వెన్నపెల్లి మహేష్,దళిత సంఘం నాయకుడు తారాచంద్,మైనారిటీ నాయకులు పాల్గొన్నారు

# ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/కొడకండ్ల:** స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ భారత ఉప ప్రధాని జగ్జీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా రామవరం గ్రామంలో ఆయన విగ్రహానికి సర్పంచ్ గిరగాని క్రాంతి కుమార్ గౌడ్ నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్, ఉపసర్పంచ్ కర్ణకంటి శ్రీనివాస్, వార్డు సభ్యులు కర్దూరి శివారెడ్డి, మచ్చ భూపాల్, సర్దార్ రవి పాల్గొన్నారు. అదేవిధంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు పెంతల సురేందర్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు నక్క సారయ్య, కాంగ్రెస్ నాయకులు ఏడెల్లి సోమశేఖర్, బాల్నె మహేందర్, కార్తీక్ గౌడ్, ఇతర నాయకులు హాజరై బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి నివాళులు అర్పించడం జరిగింది.

**కాంగ్రెస్ ఆద్వర్యంలో...**

భారత మాజీ ఉప ప్రధాని జగ్జీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గిరగాని క్రాంతి కుమార్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజేష్ నాయక్, నాయకులు యాకయ్య, రవీందర్, ఉప్పలయ్య, శ్రీనివాస్, యుగంధర్ రెడ్డి, శివకుమార్, రాములు, శివారెడ్డి, భూపాల్, తదితరులు పాల్గొన్నారు.

## మంగపేటలో



**ప్రజాపక్షం/మంగపేట:** మండలంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు ఎంపెల్లి వీరాస్వామి అధ్యర్యంలో మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర భారత మాజీ ఉప ప్రధాని సంఘ సంస్కర్త డా॥ బాబు జాగ్జీవన్ రామ్ 119 వ జయంతి వేడుకలు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా జరిపారు. ఈ సందర్బంగా పలువురు మాట్లాడుతూ డా.బాబు జగ్జీవన్ రామ్ భారతదేశానికి మాజీ ఉప ప్రధాని స్వాతంత్ర్య సమరయోధుడు. అతను సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని కృషి చేసిన సంఘ సంస్కర్త. అతని జీవితం సేవలు భారతదేశ చరిత్రలో ఒక ముఖ్యమైన భాగం. బాబు జగ్జీవన్ రామ్ 1908 ఏప్రిల్ 5న బీహార్ రాష్ట్రంలో జన్మించారు. అతను తన విద్యాభ్యాసాన్ని బెనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో పూర్తి చేశారు. అతను 1931లో స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారు అనేక సార్లు జైలుకు వెళ్లారు. బాబు జగ్జీవన్ రామ్ 1971 నుండి 1977 వరకు భారతదేశ రక్షణ మంత్రిగా పనిచేశారు. అతను 1977 నుండి 1979 వరకు భారతదేశ ఉప ప్రధానిగా పనిచేశారు. అతను 1986 జూలై 6న మరణించారు. గని కృషి చేసిన సంఘ సంస్కర్త. అతని సేవలు భారతదేశానికి ఎల్లప్పుడూ ప్రేరణగా ఉంటాయి అని వక్తలు తెలిపారు .ఈ కార్యక్రమంలో పగిడిపెల్లి వెంకటేశ్వర్లు బండ జగన్ మోహన్ రెడ్డి చెట్టుపెల్లి వెంకటేశ్వర్లు, అయ్యోరి యాణయ్య, ఎడ్ల నరేష్, బోడ రామచంద్రం, కాటబోయిన నర్సింహారావు, దాసరి ఎల్లన్న, గాజర్ల రాజు, దాసరి బుజ్జి పాల్గొన్నారు.

# దొడ్డి కొమరయ్య జీవితాన్ని ప్రపంచానికి తెలియజేయాలి



**ప్రజాపక్షం/భూపాలపల్లి:** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య జీవితాన్ని ప్రపంచానికి, నేటి తరానికి తెలియజేయడం కోసమే దొడ్డి కొమరయ్య జీవిత నేపథ్యం సినిమాగా నిర్మించడం జరుగుతుందని, సినిమా దర్శకుడు, నిర్మాత యం సేనాపతి అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో దొడ్డి కొమరయ్య సినిమా పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం స్థానిక సంకల్ప్ ప్రైం స్కూల్ లో నిర్వహించారు. నిర్మాత, దర్శకుడు సహనిర్మాతలు మొదట భూపాలపల్లి లో ర్యాలీ నిర్వహించి సాయుధ పోరాటంలో అమరులైన చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లా సహ నిర్మాతలు పాల్గొన్న వేళ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్బంగా సినిమా దర్శకుడు, నిర్మాత సేనాపతి మాట్లాడుతూ.. దొడ్డి కొమరయ్య జీవితం నేటి తరానికి ఆదర్శనీయమని, ఆయన జీవితం నాకు స్ఫూర్తినిచ్చిందని, ఇలాంటి గొప్ప తెలంగాణ పోరాట నాయకున్ని గుర్తించకపోవడం అత్యంత బాధాకరమని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల నుండి దాదాపు 1000 మంది పై చిలుకు సహ నిర్మాతలు మనిషికి 10,000/ చొప్పున ఖర్చు పెట్టి తీస్తున్నారని తెలిపారు. తెలంగాణ కళాకారులు నటీనటులకు అవకాశం ఇచ్చి తీస్తున్న ఈ సినిమా అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహనిర్మాతలు కొలుగూరి సంజీవ రావు,జిల్లా చైర్మన్ ములుకలపల్లి లక్ష్మి చౌదరి, వీరమనేని రాజేశ్వరరావు, నరవేడ్డివెంకట నారాయణ, కాటారం సర్పంచ్ పంథాకని సడవళి, మల్లికార్జున రావు, సంకల్ప్ ప్రైమ్ స్కూల్ మూర్తి పాల్గొన్నారు.

# వీధి రౌడీలా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ నాయకులు



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** ఒక్క ప్రతిపక్ష నేత గజ్వేల్ క్యాంపు కార్యాలయం పై కాంగ్రెస్ నాయకులు దాడి చేయడం అత్యంత హేయమైన చర్య అని దీన్ని పూర్తిగా ఖండిస్తున్నామని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి పాల్గొని మాట్లాడుతూ, బలవంతంగా గజ్వేల్ క్యాంప్ కార్యాలయం పై కాంగ్రెస్ రౌడి, గుండాల వ్యవహరించి దాడి చేసి రేవంత్ రెడ్డి ఫోటో పెట్టడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ గుండాల పాలనలో సామాన్యులతో పాటు ప్రజాప్రతినిధులకు కూడా రక్షణ కరువైందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆడుతున్న వికృత రాజకీయ క్రీడకు, తెలంగాణ ప్రజలు నీకు తప్పక గుణపాఠం చెబుతారని రేవంత్ రెడ్డి పై మండిపడ్డారు. ఈ సమావేశంలో టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్, టిఆర్ఎస్ జిల్లా నాయకులు మేకల సంపత్ కుమార్, కౌన్సిలర్ గండ్ర హరీష్ రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కృషి



**ప్రజాపక్షం/కమలాపూర్:** బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలను కమలాపూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద అంబేద్కర్ యువజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి కొలుగూరి రాము ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్ల వినోద్ కుమార్ మాట్లాడుతూ... జగ్జీవన్ రామ్ చేసినటువంటి సేవలను గురించి వివరించి, ఆయన ఆశయ సాధనకు సమిష్టి కృషి ఎంతో అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం సీనియర్ నాయకులు పుల్ల కొమురయ్య, మాజీ ఎంపిపి మాట్ల రమేష్, కమలాపూర్ మేజర్ గ్రామపంచాయతి ఉప సర్పంచ్ పుల్ల శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి సభ్యులు వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు మాట్ల ఐలయ్య, పుల్ల శ్రీనివాస్, రమేష్, మహాజన్, స్వప్న, కమలాపూర్ మండల ఇంచార్జీ రవీందర్, పుల్ల శ్రీనివాస్, పుల్ల ఐలయ్య, బిసి నాయకులు మహాజన్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు చిలువేరు సంపత్, మాట్ల కుమారస్వామి, అశోక్, అనిల్, రమేష్, సాయి, అన్వేష్, వంశీ, సురేందర్, నందన్ తదితరులు పాల్గొన్నారు.

## లింగాలఘణపురంలో

**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో, ఎడ్ల లావణ్య రాజు ఆధ్వర్యంలో ఆదివారం, బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి, ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గట్టగల్ల రాజయ్య ఏదునూరి వీరన్న, వార్డ్ మెంబర్ ప్యాటరవి, ఐలయ్య, నర్సింహులు, అబిద్ పాల్గొన్నారు.

## జఫర్‌గడ్‌లో

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** బీజేపి ఆధ్వర్యంలో మాజీ ఉప ప్రధాని జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపి మండల అధ్యక్షుడు కోరుకొప్పుల నాగేష్ గౌడ్ ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ మాజీ ఉప ప్రధాని, దళిత జాతి హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు.

## జనగామలో

**ప్రజాపక్షం/జనగామ :** భారత మాజీ ప్రదాని, దళిత వర్గాల ఆశాజ్యోతి, సమతావాది డా. బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకల సందర్భంగా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ వద్ద ఆయన విగ్రహానికి మున్సిపల్ చైర్‌పర్సన్ కడకంచి బాలమణి, డీసీపీ రాజ మహేంద్ర నాయక్, జేసి బెన్షాలోమ్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

జనగామ జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రాం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మి నారాయణ హాజరై బాబు జగ్జీవన్ రాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు, డీసీసీ కమిటీ సభ్యులు, మండల అధ్యక్షులు, గ్రామ శాఖ అద్యక్షులు, కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## రాయపర్తిలో

**ప్రజాపక్షం/రాయపర్తి:** మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాల కమిటీ అధ్యక్షుడు ఐత రాజు ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్‌రామ్ 119వ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి స్థానిక సర్పంచ్ గారే సహేంద్ర బిక్షపతి ప్రజా సంఘాలు, రాజకీయ నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అణగారిన వర్గాలకు ఆశాకిరణం, సామాజిక పోరాటాలకు మార్గదర్శకుడు బాబు జగ్జీవన్‌రామ్ అన్నారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి అనన్యసాధ్యమని అన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాచర్ల ప్రభాకర్, గబ్బేట బాబు, ఐత రాంచందర్, కందికట్ల రాజయ్య, గబ్బేట బాబు, మచ్చ రమేష్, ముద్రబోయిన సుధాకర్, ఎనగందుల యాదగిరి, గారే శ్రీను, గారే రఘుపతి, చిర్ర సూరి, చందు రాము, చిర్ర శ్రీధర్, ఉబ్బని సింహాద్రి, ఐత జంపి, ఐత రవి, చిలుముల కృష్ణ, పిరని రాజబాబు, సధిరపు సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

## బాబుజగ్జీవన్‌రాం జయంతి



**ప్రజాపక్షం/శివ్వంపేట:**శివ్వంపేట మండలంలోని పిల్లుట్ల, శివ్వంపేట, దంతాన్‌పల్లితో పాటు అన్ని గ్రామాలలో బాబు జగ్జీవన్‌రాం జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి సర్పంచ్‌లు పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆయన చేసిన సేవలు, పోరాటాలను వారు గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు బుర్ర మురళీగౌడ్, రాజిపేట వెంకటేశ్వర్, ఉపసర్పంచ్ గొల్ల స్వామి, వార్డుసభ్యులు మియ్యడి ముత్యాలు, కములయ్యగారి మల్లేశ్వరి నర్సింలు, రెడ్డిపల్లి స్వరూపఅశోక్, షేరిపల్లి నరేష్, కొడకంచి గణేష్‌గౌడ్, పల్లి మధు, గొల్ల భిక్షపతి, పెద్దపులి సతీష్, తలారి హనుమంతు, బుచ్చి బాలేష్, గుర్రాల కుమార్, రాంరెడ్డి, బేస్త కిష్టయ్య, ఆలయ కమిటి ఛైర్మన్ శివకుమార్, యూత్ ప్రసిడెంట్ నర్సింలు, గుల్లయ్యగారి రవి, బుర్ర వినయ్, సంగ్రా ఆంజనేయులు, గుల్లయ్యగారి రాములు, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## గుంతపల్లి గ్రామాభివృద్దీ- లక్ష్యం



**పజాఫక్షం/కొండాపూర్ :** గుంతపల్లి గ్రామాభివృద్ధి పరిశుభ్రతే లక్ష్యమని గ్రామ సర్పంచ్ పడమటి అనంత్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని గుంతపల్లి లోదోమల నివారణకు సర్పంచ్ అనంత్‌రెడ్డి ఆధ్వర్యంలో మందును పిచికారి చేశారు. ఈ సందర్భంగా అనంత్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఆరోగ్యాంగా ఉండాలనే సంకల్పంతో పలు వ్యాదులు ప్రభలకుండా ఉండటానికి పరిశుద్య పనులు చేపడుతున్నామని అన్నారు. అందులో భాగంగానే గ్రామంలో దోమల నివారణకు మందు పిచికారి చేస్తున్నామన్నారు. గ్రామ ప్రజలు అందరూ సహకరించి గ్రామాభివృద్ధి పరిశుభ్రత కు భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, గ్రామ యువకులు పెద్దలు పాల్గొన్నారు.

## యతిన్ ట్రస్టు సేవలు అభినందనీయం

**ప్రజాపక్షం/శివ్వంపేట :** యతిన్ ట్రస్టు సేవ కార్యక్రమాలు అభినందనీయమని లింగోజిగూడ సర్పంచ్ బాసంపల్లి అమృత అశోక్‌గౌడ్ అన్నారు. ఆదివారం మండలంలోని లింగోజిగూడ గ్రామంలో యతిన్ ట్రస్టు ఛైర్మన్ మెగావత్‌రవినాయక్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం నిర్వహించగా సర్పంచ్ బాసంపల్లి అమృతఅశోక్‌గౌడ్ చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్థులకు పలు రకాల వైద్య సేవలు అందించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర

## సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో పేద గృహాస్వప్న సహకారం

### కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి



**ప్రజాపక్షం/శివ్వంపేట, :** సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో పేదలకు గృహస్వప్న సహకారం ప్రజా ప్రభుత్వ పాలనలో పేదలకు ఇండ్లు అందించడం ముఖ్య లక్ష్యం అని నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని లచ్చిరెడ్డిగూడెం గ్రామంలో ప్రభుత్వం నుంచి మంజూరై నిర్మాణం పూర్తి చేసుకున్న చందాశాంత ఇందిరమ్మ ఇల్లును మాజీ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ మాధవరెడ్డి, సీనియర్ నాయకుడు పులిమామిడి నవీన్‌గుప్తాతో లకసి ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదలందరికి సొంత ఇంటి కల నెరవేరుతుందని ఎన్నో సంవత్సరాలు ఆశగా ఎదురుచూస్తున్న ప్రజాప్రభుత్వ పాలనలో ఇళ్ల నిర్మాణం సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆలేని ఉమా శ్రీనివాస్‌రెడ్డి, ఉపసర్పంచ్ మాణిక్యరెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రశాంత్‌రెడ్డి, గోమారం సర్పంచ్ హైమావతి ఆంజనేయులు, వెంకటేష్, మధుసుదన్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, రాంపల్లి జైపాల్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, సురేందర్ రెడ్డి, సతీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ సాఫ్ట్‌బాల్ పోటీలకు ధూల్మిట్ట విద్యార్థి




**ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట :** తెలంగాణ రాష్ట్ర స్థాయిలో ఇటీవల నిర్వహించిన అండర్ 14 సబ్ జూనియర్ సాఫ్ట్‌బాల్ టోర్నమెంట్ మరియు సెలెక్షన్‌లలో ధూల్మిట్ట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి బొద్దుల విగ్నేష్ విశేష ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారు. రాష్ట్ర స్థాయి సెలెక్షన్ మరియు పోటీలలో ధూల్మిట్ట పాఠశాల అండర్ 14 బాలుర జట్టులో తృతియ స్థానాన్ని సాధించినట్లు ధూల్మిట్ట పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనుముల కర్ణాకర్‌రెడ్డి, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ వెగ్గలం సతీష్‌కుమార్‌లు తెలిపారు. జాతీయ స్థాయి అండర్ 14 సబ్ జూనియర్ సాఫ్ట్‌బాల్ పోటీలు ఈ నెల 16 ( ఏప్రిల్ ) నుండి ఢిల్లిలోలో నిర్వహించనున్నట్లు, ఈ పోటీలలో ఎంపికైన విద్యార్థి బొద్దుల విగ్నేష్ పాల్గోననున్నట్లు ఫిజికల్ డైరెక్టర్ వెగ్గలం సతీష్‌కుమార్ తెలిపారు. చదువుతో పాటుగా ఆటల్లో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలలో ప్రతిభను కనబరుస్తున్నా పాఠశాల విద్యార్థులను, ప్రొత్సహించి ఉత్తమమైన శిక్షనలతో ముందకు తీసుకపోతున్న ఫిజికల్ డైరెక్టర్ వెగ్గలం సతీష్‌కుమార్‌ను, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనుముల కర్ణాకర్‌రెడ్డిలను ధూల్మిట్ట గ్రామ సర్పంచ్ గునుకుల లీల జగన్ మోహన్ రెడ్డి, గ్రామ ఉప సర్పంచ్ తుషాలపురం రాజు, తోర్నాల సర్పంచ్‌రాము, ఆయా గ్రామాల క్రీడాకారులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## బాబు జగ్జీవన్ రాం జయంతి సందర్బంగా ఘన నివాళులు



**ప్రజాఫక్షం/ సంగారెడ్డి :** బాబు జగ్జీవన్ రాం జయంతి సందర్భంగా ఘన నివాళులను సంగారెడ్డి ఎమ్మెల్యే చింతాప్రభాకర్ ఆర్పించారు. స్థానిక ఎమ్మెల్యే చింతాప్రభాకర్ సంగారెడ్డి పట్టణంలోని ఎమ్మెల్యేక్యాంపు కార్యాలయం పక్కన ఉన్న బాబు జగ్జీవన్ రాం విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రాం తన జీవితాంతం అణగారిన వర్గాల హక్కుల కోసం సామాజిక సమానత్వం కోసం చేసిన కృషి దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేయడం ప్రతి ఒక్కరి బాద్యత అని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా, కేంద్ర మంత్రిగా, ఉపప్రధానిగా ఆయన దేశ నిర్మాణంలో చేసిన సేవలు అపారమని కొనియడారు. అలాగే యువత బాబు జగ్జీవన్ రాం ఆలోచనలు విలువలను ఆదర్శంగా తీసుకుని సమాజానికి ఉపయోగపడేలా ముందుకు రావాలని పిలుపు నిచ్చారు.ఆయన ఆశయాలను కొనసాగించడం ద్వారనే సమాజంలో నిజమైన మార్పు సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ జిల్లా అధికారి అఖిలేష్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు ,కార్యదర్శి నర్సింలు , మాజీ కౌన్సిలర్ విష్ణు, పార్టీ నాయకులు ,కార్యకర్తలు ఉన్నారు.

## సిఎం రేవంత్ రెడ్డిని దూషించిన ప్రతాప్ రెడ్డిపై పోలీసులకు ఫిర్యాదు

**ప్రజాపక్షం / గజ్వేల్:**కెసిఆర్ క్యాంపు కార్యాలయంలో తాము ఏర్పాటు చేసిన సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని తొలగిస్తూ ప్రతాప్ రెడ్డి వైరల్ చేయడాన్ని నిరసిస్తూ గజ్వేల్, కొండపాక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, పీసీసీ కార్యదర్శి నాయిని యాదగిరి నేతృత్వంలో కాంగ్రెస్ నేతలు ఆదివారం గజ్వేల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. సీఎం రేవంత్ రెడ్డిని దూషిస్తూ అగౌరవంగా మాట్లాడడంతో పాటు ఆయన చిత్రపటాన్ని విసిరే ప్రయత్నం చేయగా, ఆయన ఏ హోదాలో తొలగించారని నిలదీశారు. టిడిపి హయాంలో సీఎం రేవంత్ రెడ్డి ద్వారా లబ్ధి పొందిన వంటేరు ప్రతాప్ రెడ్డి ప్రస్తుతం ఆయనను దూషించడం తిన్నింటి వాసాలు లెక్కించడమే అవుతుందని ఎద్దేవా చేశారు. అంతేకాకుండా కాంగ్రెస్ లో చేరిన ప్రతాప్ రెడ్డికి మద్దతుగా ప్రచారం చేయాలని రేవంత్ రెడ్డి కాళ్లు మొక్కిన విషయాన్ని మరిచినట్లు గుర్తు చేశారు. అంతేకాకుండా ఎమ్మెల్యే ఎలక్షన్ల సందర్భంగా కేసీఆర్, హరీష్ రావులను తిట్టిన తిట్టు తిట్టకుండా దూషించిన వంటేరు ప్రతాప్ రెడ్డి వారి చంకనే చేరి కాంగ్రెస్ పై విమర్శలు చేయడం దయ్యాలు వేదాలు వల్లించినట్లే అవుతుందని అన్నారు. గతాన్ని మరిచిన ప్రతాప్ రెడ్డి మూడుసార్లు ఓటమి చెందిరూ కోట్ల రూపాయలు ఎలా సంపాదించారని నిలదీశారు. మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, డిసిసి అధ్యక్షులు , కరుణాకర్ రెడ్డి, మహేష్, కోడకండ్ల బాలు పాల్గొన్నారు.

## రేగోడ్ గ్రామాన్ని అభివృద్ధి చేయడమే మాలక్ష్మం : సర్పంచ్ పర్విన్ సుల్తానా

**ప్రజాపక్షం/రేగోడ్:**రేగోడ్: రేగోడ్ గ్రామన్ని అభివృద్ది చేయడమే మాలక్ష్మం అన్ని స్థానిక సర్పంచ్ పర్విన్ సుల్తానా చోటు మియా అన్నారు తాసిల్దార్ కార్యాల మెడల్ స్కూల్ వెళ్లే దారిలో ఇటీవల కురిసిన వర్షానికి రోడ్డు అధ్వానంగా మారడంతో రోడ్డు మూలమలుపులు ఉన్నందువలన సూచిక బోర్డు లేదు
తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని భావించి రేగోడ్ సర్పంచ్ పర్విన్ సుల్తానా చోటు మియా
రోడ్డుకు ఇరువైపులా మొరం వేయించారు ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు ఉన్నారు

## గౌడ సమాజం ఏకం కావాలి




**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** దేశ వ్యాప్తంగా గౌడ సమాజం ఏకం కావాలని ఢిల్లీ సమావేశంలో తీర్మానించినట్లు సిద్దిపేట జిల్లా జై గౌడ అధ్యక్షుడు హరిగౌడ్ తెలిపారు. శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ ఢిల్లీలో శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న మహారాజ్ ఆత్మబిదాన్ దివస్ ఘనంగా జరిగిందని ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి శ్రీపాద,యుపి పిసిసి అధ్యక్షుడు అజయ్ లల్లు, మధుయాస్కీ హాజరై వారు మాట్లాడుతూ దేశంలోని కలాల్ సమాజం మొత్తం ఏకమై మన హక్కులు,అవకాశాలను సాధించుకోవాలని పిలుపునిచ్చారన్నారు. శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న మహారాజ్ ఆత్మబలిదాన్ దివాస్ కార్యక్రమంలోజై గౌడ జాతీయ అధ్యక్షుడు రామాగౌడ్,తెలంగాణ రాష్ట్ర జై గౌడ అధ్యక్షుడు నారాయణ గౌడ్,కిషోర్‌గౌడ్,పర్వరాములు గౌడ్,ప్రతాప్‌గౌడ్ తదితరులు పాల్గోన్నట్లు ఆయన తెలిపారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి



**ప్రజాఫక్షం/కొండాపూర్:**స్వాతంత్ర సమరయోధులు భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పోరమ్ పర్ బెటర్ సంగారెడ్డి మోచి సంఘం నాయకులు సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఫోరమ్ అధ్యక్షుల శ్రీదర్ మహేంద్ర మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ దేశ స్వాతంత్ర పోరాటంతో పాటు అట్టడుగు వర్గాల హక్కుల తెచ్చారని అన్నారు. ఆయన పోరాటం నాయకత్వ స్ఫూర్తి నేటికి అనేక మంది బహుజన ఉద్యమ నాయకులకు ఆదర్శంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పోరమ్ ఫర్ బెటర్ ప్రదాన కార్యదర్శి అమిదిపురం మహేష్ కుమార్, సహా కార్యదర్శి పాండు, రంగం కార్యవర్గ సభ్యులు సమగర మోచి సంఘం అధ్యక్షులు కానేరి సీతారాం, , , ,కె. చంద్రశేఖర్ అడ్వైజర్ కె. బాలరాజ్ ,సెక్రటరీ హెచ్ పులి,కె. రమేష్, హెచ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## నల్ల పోచమ్మను దర్శించుకున్న రాగుల భూమయ్య

**ప్రజాపక్షం/కౌడిపల్లి :**మండల పరిధిలో శ్ర నల్ల పోచమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు రాగుల భూమయ్య పటేల్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆ నల్ల పోచమ్మ దయవల్ల ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా కృషి పంటలు బాగా పండి రైతులు ప్రజలు సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకోవడం జరిగిందని తెలిపారు. ఈవో రంగారావు ఆదివారం కావడంతో భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేయించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు తిరుమలేష్, రాగుల సురేష్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ప్రజాపక్షం/రామాయంపేట :** రామాయంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సోమవారం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు ప్రారంభిస్తున్నట్లు ప్రాథమిక సహకార సంఘం సిఇఒ పుట్టి నర్సింహులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ నగేష్ హాజరుకానున్నారు. రైతులు పండించిన పంటలను దళారులకు అమ్మి మోసపోకుండా ప్రభుత్వం కల్పించే మద్దతు ధరను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నాణ్యతా ప్రమాణాలు పాటించి పంటను కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి



**ప్రజాపక్షం/బెజ్జంకిః** భారత దేశ మాజీ ఉప ప్రధాని 119వ జయంతి వేడుకలను ఆదివారం మండల ప్రజా సంఘాల సమన్వయ ఉత్సవ కమిటీ అధ్యక్షులు శానగొండ శరత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాలులర్పించారు.అనంతరం ఆయన చేసిన సేవాలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొల్లం శ్రీధర్, ఉప సర్పంచ్ దూమాల మహేష్, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్, ఎమ్మార్పీస్ మండలాధ్యక్షులు వడ్లూరి పర్శరాములు, మాజీ ఎంపిటీసీ లింగాల లక్ష్మ ణ్, ఎల శేఖర్ బాబు, రామంచ రవి, లింగాల సురేష్ దీటి బాల్ నర్సు,మాసం బాబు, బోనగిరి శేషు కుమార్, బోనగిరి కొత్త రాజు, ఉప్పులేటి బాబు తదితరులు పాల్గొన్నారు.

## రూ.2కె 20 లీటర్ల నీళ్ల క్యాన్లు



**ప్రజాపక్షం/ పటాన్‌చెరు :** ఇస్నాపూర్ 11వ వార్డు సభ్యురాలు సుల్తాన్ పురం ఈశ్వరమ్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డితో కలిసి పటాన్ చెరు మండల ఇంచార్జీ ,మాజీ జడ్పీటీసీ గడీల శ్రీకాంత్ గౌడ్ ప్రారంభించారు. ఎన్నికల ప్రచార హామీలో భాగంగా ఇస్నాపూర్ ప్రజలకు రెండు రూపాయలకే 20 లీటర్ల బాబుల్ అందుబాటులో ఉండేలా సేవలందిస్తున్న 11వ వార్డు కౌన్సిలర్ సుల్తాన్ పురం ఈశ్వరమ్మ , వారి తనయుడు దయాకర్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇస్నాపూర్ మున్సిపల్ చైర్మన్ సుమలత, మాజీ సర్పంచ్ టూరిగాని వెంకట్‌రెడ్డి, మల్లారెడ్డి, పాశం మైలారం, బీఆర్ఎస్వీ నాయకులు మోరాజ్ ఖాన్, ఇస్నాపూర్ మున్సిపల్ కౌన్సిలర్ మచ్చ కిషోర్ రెడ్డి , తలారి అంజనేయులు ,బూరిగారి నరేందర్ రెడ్డి, బేగరి వెంకటేష్ ,మాజీ వార్డు సభ్యులు జనార్ధన్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# సొంత నిధులతో గుర్రపు డెక్క తొలగింపు

### నీటివనరులపై జీవనం సాగిస్తున్న వారికి అండగా నీలం మధు ముదిరాజ్



**ప్రజాపక్షం/ పటాన్‌చెరు :** రాజకీయాలంటే కేవలం పదవులు మాత్రమే కాదు. ప్రజల కష్టాల్లో తోడుండటమేనని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ నీలం మధు ముదిరాజ్ మరోసారి నిరూపించారు. గత కొంత కాలంగా పటాన్‌చెరు పట్టణ పరిధిలోని తిమ్మక్క చెరువు గుర్రపు డెక్కతో నిండి పోయి ఒక చెరువులా కాకుండా మైదానంలా మారి పోయింది. దీని వల్ల నీటిలోని ఆక్సిజన్ తగ్గి చేపలు చనిపోవడమే కాకుండా దానిపైన జీవనం సాగిస్తున్న వారికి వలలు వేయడానికి కూడా వీలు లేకుండా పోయింది. తమ జీవనోపాధి దెబ్బతిని మత్స్యకారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ విషయంలో చాలసార్లు అధికారులకు మొరపెట్టుకున్నా స్పందన లేకపోవడంతో వారు ఈ విషయాన్ని నీలం మధుకు వివరించారు. వారి విన్నపాన్ని విన్న వెంటనే నీలం మధు పభుత్వ నిధుల కోసం అధికారుల కోసం వేచి చూస్తూ కాలయాపన చేయకుండా తన సొంత నిధులతో యుద్ధ ప్రాతిపదికన గుర్రపు డెక్క తొలగింపు పనులను ప్రారంభించారు. గత ఐదు రోజుల నుండి జెసిబి యంత్రాలను రంగంలోకి దించి చెరువును శుభ్రం చేయిస్తున్నారు. తమ కష్టాన్ని గుర్తించి సొంత ఖర్చుతో చెరువు పునరుద్దరిస్తున్న నీలం మధు ఉదారకతకు మత్స్యకారులు హర్షం వ్యక్తం చేశారు. చెరువు గుర్రపు డెక్క నుండి విముక్తి పొందుతుండటంతో మళ్లీ తమ వలలకు చేపలు చిక్కుతాయని తమ జీవనోపాధి ముందుకు సాగుతుందని తెలుపుతూ నీలం మధుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రోటోకాల్ చైర్మన్ అదిత్య రెడ్డి, ఎట్టయ్య, వెంకటేష్, దేవరాజ్, రవి, శ్రీశైలం ,గణేష్, నరేందర్, యాదగిరి, లింగం అర్జున్, సాయిలు మత్స్యకారులు పటాన్‌చెరు పట్టణ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం

### ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి



**ప్రజాపక్షం / గజ్వేల్ :** దివంగత బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి, ఎఫ్‌డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం గజ్వేల్ పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన సందర్భంగా వారు మాట్లాడారు. దేశ ఉప ప్రధానిగా సేవలందించిన ఆయన జన్మదినాన్ని సమతా దివస్ గా పాటిస్తుండగా, దళితుల అభ్యున్నతి, కుల వివక్షతకు వ్యతిరేకంగా ఆయన పోరాటం చేసినట్లు గుర్తు చేశారు. ముఖ్యంగా రక్షణ శాఖ మంత్రిగా పాక్ యుద్ధంలో కీలక పాత్ర పోషించినట్లు చెప్పారు. దళితులు, పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని, యువత ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ చందన రవీందర్, వైస్ చైర్మన్ పద్మా బాయి నర్సింగ రావు, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ కృష్ణారెడ్డి, దళిత, ప్రజా సంఘాల నేతలు పొన్నాల కుమార్, మైస రాములు, నీరుడి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక విప్లవ యోధుడు బాబు జగ్జీవన్‌రామ్

### సర్పంచ్ గునుకుల లీల జగన్‌మోహన్ రెడ్డి



**ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్టః** సామాజిక విప్లవ యోదుడు బాబు జగ్జీవన్‌రామ్ అని ధూల్మిట్ట గ్రామ సర్పంచ్ గునుకుల లీల జగన్‌మోహన్ రెడ్డి అన్నారు. బాబు జగ్జీవన్‌రామ్ 119వ జయంతిని పురస్కరించుకొని ధూల్మిట్ట గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో ఆదివారం ధూల్మిట్ట మండల కేంద్రంలో బాబు జగ్జీవన్‌రామ్ చౌరస్తాలోని ఆయన విగ్రహానికి స్థానిక నాయకులతో కలసి గ్రామ సర్పంచ్ గునుకుల లీల జగన్‌మోహన్ రెడ్డి, గ్రామ ఉప సర్పంచ్ తుషాలపురం రాజు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడుతూనే సామాజిక సమానత్వం కోసం అణగారిన వర్గాల హక్కుల కోసం సమరం సాగించిన గొప్ప సామాజిక విప్లవ యోధుడు బాబు జగ్జీవన్‌రామ్ అని అన్నారు. సామాజిక న్యాయ సాధనలో జగ్జీవన్‌రామ్ చేసిన సేవలు చిరస్మరణీయమని నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ తుషాలపురం రాజు, మాజీ జడ్పిటిసి నాచగోని పద్మావెంకట్ గౌడ్, గ్రామ మాజీ సర్పంచ్‌లు సుద్దాల రేణుక నర్సింహులు, నాచగోని పద్మా లక్ష్మ న్ గౌడ్, దుబ్బుడు దీపికా,వేణుగోపాల్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్‌లు నాచగోని నరహరి గౌడ్, పోతరాజు మదు, గ్రామ వార్డు మెంబర్లు మన్నే కవిత రాజేందర్, పోతరాజు కనుకయ్య, గుంటిపల్లి నాగేష్, నాచగోని చందుగౌడ్ తో పాటుగా, ఎంఆర్‌పియస్ సీనియర్ నాయకులు సుందరగిరి బాస్కర్, గ్రామ వివిధ రాజకీయ పార్టీల, మరియు కుల సంఘాల నాయకులతో పాటుగా గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ దేవతకు బోనాలు



**ప్రజాపక్షం/అల్లాదుర్గంః** బేతాళ స్వామి జాతర ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజు ఆదివారం దుర్గమ్మ దేవతకు ఘనంగా బోనాలు తీశారు. ఈ సందర్భంగా వందలాది మంది భక్తులు భక్తిశ్రద్ధలతో బోనాలను పూలదండలు వేపకొమ్మలతో అందంగా అలంకరించి గ్రామ పురవీధుల గుండా ఆటపాటలతో డప్పు చప్పుల నడుమ దుర్గమ్మ దేవతకు గోవిందా అని స్మరించుకుంటూ ఆలయానికి చేరుకొని అమ్మవారికి బోనాలను సమర్పించి మొక్కలు తీర్చుకున్నారు. ఈ ఉత్సవాలు తిలకించడానికి వందలాది మంది భక్తులు తరలివచ్చారు.

## నీటి వృథాపై మత్స్యశాఖ చైర్మన్ ఆగ్రహం

**ప్రజాపక్షం/రామాయంపేటః** మండలంలోని కాట్రియాల చెరువు నుండి నిబంధనలకు విరుద్ధంగా, వృథాగా నీటిని తరలిస్తున్నారని గ్రామ మత్స్యశాఖ చైర్మన్ మద్ది నర్సింహులు ఆరోపించారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కొంతమంది కావాలనే కక్ష్యపూరితంగా వ్యవహరిస్తూ చెరువు నీటిని బయటకు వదులుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో నీటిమట్టం వేగంగా తగ్గిపోవడం వల్ల చెరువులో ఉన్న చేపపిల్లలు మృత్యవాత పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది మత్స్యకారుల ఉపాధిని దెబ్బతీస్తుందన్నారు. సాగులో ఉన్న భూములకు నీరు అందించాల్సింది పోయి, సాగులో లేని బీడు భూములకు నీటిని మళ్లించడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. చెరువు నీరు మత్స్యకారుల ఉపాదికి ప్రాణాదారం అని, పంటలకు ఉపయోగించాల్సిన నీటిని బీడు భూములకు మళ్లించి వృథా చేయడం అన్యాయమని తక్షణమే అధికారులు స్పందించి నీటి వృథాను అరికట్టాలని విజ్ఞప్తి చేశారు.

## 'ఐరిస్ ఫ్లోరేట్' స్కూల్ వార్షికోత్సవం




**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్ః** సిద్దిపేట పట్టణ కేంద్రంలోని ఐరిస్ ఫ్లోరేట్ సాకల్య స్కూల్ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులుగా డాక్టర్ మురళీకృష్ణ, ఎంఇఒ రాజప్రబాకర్‌రెడ్డి, కౌన్సిలర్ దీప్తి నాగరాజు హాజరైనారు. పాఠశాల డైరెక్టర్ బాలనాగరాజు ఆధ్యక్షతన ముఖ్య అతిధులు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు వారి అద్భుత ప్రదర్శనలతో చూపరులను ఆకట్టుకున్నారు. శివాజీ మహారాజ్ ప్రదర్శన,మహానటి,ఆపరేషన్ సింధూర్ ప్రదర్శనలను విద్యార్థులు అద్భుతంగా ప్రదర్శించారు. డైరెక్టర్ బాలనాగరాజు మాట్లాడుతూ విద్యార్థుల లోని సృజనాత్మకతను వెలికి తీయడానికే ఈ వేడుకలని, విద్యార్థులు అద్భుతంగా ప్రదర్శనలు చేశారని కొనియాడారు. ఈ ప్రోగ్రాంను విజయవంతం చేసిన విద్యార్థులను,ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రెస్మా పట్టణ అధ్యక్షుడు నరేష్‌కుమార్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గజ ఈతగాళ్లతో మృతదేహం కోసం గాలింపు



**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** దశదిన కర్మలో భాగంగా స్నానం చేస్తున్న క్రమంలో కాలువలో జారిపడి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన జగదేవ్‌పూర్ మండల కేంద్రంలో శనివారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన కొంపల్లి జహంగీర్ (32) అనే వ్యక్తి తన సమీప కుటుంబ సభ్యుల దశదిన కర్మలో భాగంగా స్థానికంగా ఉన్న మల్లన్న సాగర్ కాలువలోకి స్నానం కోసం వెల్లి దురదృష్టవశాత్తు కాలు జారి కాలువలో పడిపోయాడు. అతనిని రక్షించేందుకు గ్రామస్థులు ప్రయత్నించినప్పటీకి నీటి ప్రవాహం వేగంగా ఉండటంతో అతని ఆచూకీ లభించలేదు. బాధితుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు ఆదివారం గజ ఈత గాళ్లతో మృత దేహం కోసం రాత్రి వరకు గాలింపు కొనసాగించారు.

## అక్రమ మట్టి తరలింపుపై ఉక్కు పాదం

### మట్టి తరలిస్తున్న వాహనాల సీజ్

**ప్రజాపక్షం/ కొండాపూర్ :** అక్రమంగా మట్టి తరలిస్తున్న టాక్టర్లను జేసిబి ని సీజ్ చేసినట్లు కొండాపూర్ ఎస్సై సోమేశ్వరి తెలిపారు. వివరాల్లోకి వెళ్తే కొండాపూర్ మండల పరిధిలోని గారకుర్తి గ్రామంలోని వాగులో నుండి సదాశివపేట మండలం గొల్లగూడెం గ్రామానికి జేసిబి సహాయంతో ట్రాక్టర్ల ద్వారా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న విషయాన్ని కొండాపూర్ రెవెన్యూ అధికారులు చేసిన పిర్యాదు మేరకు సంఘటన స్థలానికి వెళ్లి మట్టిని తరలిస్తున్న ఒక్క జెసిబి, 5 ట్రాక్టర్లను సీజ్ చేసి కొండాపూర్ పోలీసు స్టేషన్ కి తరలించినట్లు కొండాపూర్ ఎస్ఐ సోమేశ్వరి తెలిపారు.